


"పోస్ట్!"

ఆత్రంగా వెళ్ళి ఆ లెటరందుకున్నాను. గబగబా తెరిచి చూస్తే, ఒక్కసారి నిరాశ కలిగింది. నెల్రక్రితం ఒక మాస పత్రిక్కి ఒక కధ పంపేను. వాళ్ళు అది వేస్తున్నామని వుత్తరం వస్తుందని, ఎదురు చూస్తున్నాను, వారంనించీ. తాపీగా ఆ లెటరుతో పాటు కుర్చీలో కూలబడిపోయేను. ఏవుంది? ఎప్పటి విషయమే!

"శ్రీరావ్‌గారూ! నమస్కారం!

మీకు నేనంటే ఎందుకండీ, అంత వుపేక్ష?? ఎన్ని వుత్తరాలయినా నేను రాయడమేగానీ, మీరొక్కటికూడా రాయరేం? అభిమానులంటే మీకు చులకనా? లేక, నేనంటేనే చులకనా? నేను అభాగ్యురాలిననా, మీకంత నిర్లక్ష్యం? ....అంతే అయివుంటుంది లెండి! ఏం చెయ్యనూ? నా జన్మింతే! బీద బ్రాహ్మణ కుటుంబంలో పుట్టమని, ఆ భగవంతుడు నా నుదుటిన రాసేడు!...."

మరొక్కసారి తన వివరాలు ఏకరువు పెట్టింది వల్లి! అదివరకు రాసినవే! మళ్ళా మళ్ళా అదే రాయడానికి ఆ అమ్మాయికి విసుగు పుట్టదా?....

"మా నాన్నగారు మిడిల్ స్కూల్లో టీచరు ఎంతో సర్వీసు అయిపోయేక, ఈ మధ్యే జీతం కాస్త పెరిగింది. మేము మొత్తం ఏడుగురం సంతానం! పెద్దన్నయ్య మెట్రిక్కు పాసయి, ఏదో అప్రెంటిసు చేసి, ఇప్పుడు తనదంటూ ఒక సంపాదనతో పాటు, భార్యని తెచ్చుకుని, ఆవిడ మాటక్కట్టుబడి, వేరేగా వుంటున్నాడు. మాకు వాడి ఆశేమీలేదు.

ఆ తర్వాత ఇద్దరక్కయ్యలు. పెద్దక్కయ్యకి పెళ్ళి చేయడమే బ్రహ్మాండమైంది! ఆ తర్వాత మేం ఊహించని అన్యాయం జరిగిపోయింది దానికి! బావగారు మా అక్కయ్యని పెళ్ళి చేసుకోకముందే, ఆయనకో భార్యా, ముగ్గురు పిల్లలూ వున్నారని తెల్సింది! మేము ఆయన గురించి ఏంవాకబూ చేయకుండా, సత్తికాలంగా, కళ్ళుమూస్కుని పెళ్ళి చేసేం! అది మా తప్పే! దావావేయాలంటే, కోర్టుల వెంట తిరగాలంటే బోలెడు డబ్బు విరజిమ్మాలి!! మాకా స్తోమత లేక, నాన్నగారు, వాళ్ళకో దండం పెట్టివూరుకున్నారు! పెద్దక్కయ్య యిప్పుడు యింటి చాకిరీకే కేవలం అంకితం!

రెండో అక్కయ్య మా ఆడపిల్లలందర్లోకి కాస్త బాగుంటుంది! పెద్దక్కకి చదువురాలేదుగాని, ఇదిమాత్రం పదో క్లాసు చదివింది! ఆ తర్వాత చదింవిచడానికి నాన్నగారికి పైకం లేదు!! చిన్నక్కయ్య హఠాత్తుగా ప్రేమలో పడింది! స్వీట్ సెవెంటీన్ దాన్ని ప్రేమమత్తులోకి తోసేసింది! దాని క్లాసమ్మాయి అన్న ఎవడో?! అతగాడితో పారిపోయింది! నేటిదాకా దాని అజాపజాలేదు!

నాన్న, అమ్మ ఈ తాకిడుల్తో బాగా క్రుంగిపోయేరు. తరవాత దాన్ని నేను! నాకూ ఆదేవిటోగానీ, ఎనిమిదో క్లాసుకి మించీ చదువబ్బలేదు! దానికితోడు నాకు అందచందాలూ తక్కువే! ఒక్కసారి నన్ను చూస్తే, ఏయువకుడూ, మరివా జోలికి రాడులెండి!! అదే యిప్పుడు పెద్ద సమస్యయింది మా వాళ్ళకి!

నా తరవాత ముగ్గురూ మగపిల్లలే! బాగా చిన్నపిల్లలు! ఈ సంసారంలో- ఇంత ఎదిగిన మా సంగతే ఇలా అధ్వాన్నంగా వుందే! ఇంక, ఆ పిల్ల వెధవల భవిష్యత్తేమని భయంవుతుంది!

రావ్‌గారూ! ఇదండీ మా యింటి కధ! ఇది ఎందుకు రాసేనంటే, ఈ కధని, మీరు 'కధ'గా మలచి, ఏ పత్రిక్కయినా పంపితే, అచ్చయితే చూడాలని, నాకు చాలా తహతహగా వుంది!! నాకు కధెలా రాయాలో తెలీదు! ప్రయత్నించీ, విసిగి పోయేను!

"అన్నట్టూ- ఇందులో నా పాత్రగురించీ మీకు ఇంకొంత చెప్పాలి!!

"నేను చాలా సున్నిత మనస్కురాల్ని! ప్రతీ చిన్న తాకిడికీ తీవ్రంగా బాధపడిపోతాను! ఈ బలహీనత నాకు ప్రాకాంతకంగా వుందంటే నమ్మండి! బీదసంసారం!! ఆనాటికానాడూ పైబడే వయస్సూ! తీరని కోరికలు! పోనీ, ఏదో అమ్మ, ఆర్సీనన్ను వదిలించుకుందామని, మా వాళ్ళు ఎంత ప్రయత్నించినా

ఇదండీ మా యింటి కధ! ఇది ఎందుకు రాసేనంటే- ఈ కధని, మీరు 'కధ'గా మలచి, ఏ పత్రిక్కయినా పంపితే, అచ్చయితే చూడాలని నాకు చాలా తహ తహగా వుంది!! నాకు కధెలారాయాలో తెలీదు! ప్రయత్నించీ, విసిగి పోయేను! అందుకే మీకురాస్తున్నాను....



ఒక్క అబ్బాయి కూడా నన్ను చూసి తలూ పడం లేదు!

"వంటరితనం! తల ఆలోచనల్తో వేడెక్కి ఒక్కోసారి పగిలిపోతుందేమోనన్పిస్తుంది! ఏమిటో! నా బాధలు మీకు రాస్తున్నాను! మీరు రచయితలు గదా! నాకు మంచి సలహా ఇవ్వండి! లేకపోతే కాస్తంత ఉపశమన వాక్యాలు రాయకూడదూ? పోనీ, నా కథ రాసినా, అది చూసుకుని, సంతోషిస్తాను! మండుటెండలో చిన్న వాన జల్లు!! కాస్తంత చిరుగాలి!!

"ప్లీజ్! ఈ సారయినా, నా వుత్తరానికి జవాబు రాయండి!! రాస్తారు కదూ, నా కథ?.... మీ జవాబు కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూసే,

వల్లి."

వుత్తరం పూర్తి చేసేసరికినేనే అలసిపోయాను. పాపం! వల్లి రాసి, రాసి, ఎంత శ్రమ పడిందో!

డ్రాయరు సొరుగు లాగి, వల్లి వుత్తరాలు అన్నీ ఒకచోట బొత్తిగా పెట్టేను. ఆ అమ్మాయిని, నేనెందుకు నిర్లక్ష్యం చేస్తున్నాను? ప్రశ్నించుకున్నాను, నా బద్ధకమా? గర్వమా? నిజంగా, వల్లి పరిస్థితివల్ల ఒక విధమైన వుదాసీనతా? ఏమో?....ఏదీ నిర్ధారించుకోలేను! నేను రచయితనే కావొచ్చు కాని—మామూలు మనిషినే!

ఇదే—ఒక గొప్పింటి అమ్మాయి వుత్తరాలు రాస్తే ఎలా వుంటుంది? ఆ పిల్లకిలాంటి సమస్యలే వుండవు! చదివి చదివీ ఎంత బోరెత్తిపోతుందో- తన డాబూ, దర్జా,హోదా విలాసాలూ, విహారాలూ, రుచులూ, అభిరుచులూ, అవన్నీ రాస్తుంది! ఫర్వాలేదు, వల్లి గొడవకంటే ఆ గొడవ నయమే, ఆ గొడవలో ఒక వుల్లాసం, సొగసూ వుంటుంది గదా!

అదేమో మరి! రచయితగా, నా, ఈ పదిహేనేళ్ళ సర్వీసులోనూ, నాకు అభిమానులుగా మగవాళ్ళే వుత్తరాలు రాసేరుకాని. ఆడవాళ్ళు రాయలేదు. రాస్తే—అది "వల్లి" మాత్రమే బహుశా. ఇందుకే కాబోలు, నాలో ఏదో చిన్న బలహీనత వల్లివల్ల నిర్లక్ష్యం ఏర్పరిచింది, ఒక రచయిత—రచయితే కాదు! ఏ ఆర్టిస్టు తనని అమితంగా ఆరాధించిన అభిమానిని నిర్లక్ష్యం చెయ్యకూడదు. ముఖ్యంగా ఆ అభిమానిపట్ల అభిమానం లేకపోతేమానె! సానుభూతయినా చూపాలి.

ఈరోజు—వల్లి వుత్తరాలన్నీ చూసినాక ఆలోచించితే ఈ విధమైన నిర్ధారణకి, అభిప్రాయానికి వచ్చేను. పెన్నూ, తెల్లకాయితం తీసుకున్నాను. వల్లి గురించి ఏ కొంచెంసేపు తల్చుకున్నా, నాకు కొన్ని భావాలు ఏర్పడి

# భాగ్యలక్ష్మి
కనకవర్షం కురిపిస్తుంది

మొత్తము బహుమతుల విలువ:

రూ. 9,90,000

బహుమతుల మొత్తము : 33,351

3 సిరీసులకు చేర్చి:

| | | | |
|---|---|---|---|
| 3 మొదటి బహుమతులు | రూ. | 1,00,000/- | ఒక్కొక్కటి |
| 6 రెండవ బహుమతులు | రూ. | 20,000/- | ఒక్కొక్కటి |
| 12 మూడవ బహుమతులు | రూ. | 5,000/- | ఒక్కొక్కటి |
| 30 నాల్గవ బహుమతులు | రూ. | 1,000/- | ఒక్కొక్కటి |
| 300 ఐదవ బహుమతులు | రూ. | 100/- | ఒక్కొక్కటి |
| 3,000 ఆరవ బహుమతులు | రూ. | 50/- | ఒక్కొక్కటి |
| 30,000 ఏడవ బహుమతులు | రూ. | 10/- | ఒక్కొక్కటి |

ప్రతి 100 టికెట్లకు 1 బహుమతి

ఏడవ డ్రా:
12-3-81
తిరుపతిలో

ASP/B/814/TEL



ఆంధ్రప్రదేశ్
ప్రభుత్వ లాటరీ

టికెట్ ఖరీదు రు 1/-
త్వరపడండి! నేడే మీ టికెట్ కొనండి

బహుమతులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే
గ్యారంటీ చేయబడినవి.

ముఖ్యమైన అమ్మకందార్లు: ఆంధ్రప్రదేశ్
స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లి.
5-10-174, ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాదు-500 004.

డైరెక్టరు, స్మాల్ సేవింగ్స్
అండ్ స్టేట్ లాటరీస్ ఆఫ్
ఆం.ప్ర.చే జారీచేయబడినది..




### కనపడుటలేదు

అరుణాకర్ కంగారుగా కరుణాకరం కన్సల్టింగ్ రూమ్‌లోకి పరిగెత్తు కొచ్చాడు.

"డాక్టర్! నా కళ్ళు సరిగ్గా కనబడ్డం లేదండీ...." అన్నాడు.

అరుణాకర్‌ని పరీక్ష చేశాడు కరుణాకరం.

"నీ కళ్ళ కేమయ్యా! క్షేమంగా వున్నాయి. ఎందుకలా కంగారు పడ్డావు?" అన్నాడు.

"అలాగా! అయితే రిజల్ట్సు పడ్డ పేపర్‌లో నా నెంబరు కనపళ్ళేదేం?" అన్నాడు అరుణాకర్.

—ఎమ్. డి. ఎక్బాల్‌పాషా (హైదరాబాద్)

నాయి. ఇదివరకే! అవి, మరోసారి. మననం చేస్కుని ఇలా రాసేను.

"వల్లీ!

నీ వుత్తరాలన్నీ చదివేను. నీ సమస్యలన్నీ అర్థం చేసుకున్నాను. నీ కథ సంగతలా వుంచు! ముందుగా నీక్కొన్ని సలహాలు ఇవ్వాలనిపిస్తోంది.

1. నువ్వు ప్రతీ విషయానికి తీవ్రంగా మథనపడిపోతావని, బుర్ర ఆలోచనల్తో వేడెక్కి పగిలిపోతుందనిపిస్తుందంటూ రాసావు! కారణం నీ ఇంటి వాతావరణం అన్నావు. చూడు ఒక చిన్న కథుంది. ఒక కుటుంబీకుడు నీలాగే తన కుటుంబ సమస్యల్తో చికాకైపోతే, గౌతమబుద్ధుడే అనుకో [illegible]!—ఆ కుటుంబీకుడికి కొన్ని నువ్వుగింజలు ఇచ్చి, అవి తీసుకుపోయి, ప్రతీ యింటికీ వెళ్ళి, ఏ ఇంట్లో ఏ ఒక్క చింతా, చికాకూ లేదో, వాళ్ళని ఆ నువ్వులు తీసుకోవల్సిందిగా చెప్పమన్నాడట! ప్రతీ ఇంటివారూ ఏదో కష్టం, బాధా చెబుతూ, ఎవ్వరూ కూడా ఆ నువ్వుగింజలు తీస్కోలేదుట! బోధపడిందనుకుంటాను!

"నీకు డబ్బులేదనీ, చదువులేదనీ, వుద్యోగం లేదనీ, పెళ్ళి అవలేదనీ, జీవితంలో ఏ రకమైన సంతోషమూ, సంతృప్తిలేవనీ బాధపడనక్కరలేదు. అవేవీ లేనివాళ్ళు నీకంటే ఇంకా.... ఇంకా హీనస్థితిలో వున్నవాళ్ళని చూడు! ఒక్క చెయ్యీ, కాలూ పక్షవాతంతో చచ్చుబడిపోయినా, మిగిలిన అవయవాలతోనే కుట్టుమిషనో, మరేదో, యింకేదో జీవనాధారం చేస్కుని, కాలం వున్నంతలో తృప్తిగా వెళ్ళ



రావు

స్కూలుకి ఇనస్పెక్టర్ గారొచ్చారు. ఇన్స్పెక్షన్ జరుగుతోంది. ఏవిద్యార్థీ ఏప్రశ్నకూ జవాబు చెప్పలేక పోయాడు.

"అబ్బాయ్! నీపేరేమిటి?" అడిగారు ఇనస్పెక్టర్ గారు.

"ఏవీ రావండి అన్నాడు ఆ విద్యార్థి.

—డా. జీ. సింగరాజు (కర్నూలు)

దీసే వారిని చూడు! నీఆలోచన్లని, ఏకాగ్రతని, బుద్ధిని ఇంకో వుపయోగకరమైన పనిలోకి ప్రవేశింపజెయ్యి! మనసుంటే మార్గాలుంటాయి

ఇట్లు

జగన్

ఆ తర్వాత వల్లి లెటర్సు ఆగేయి!

*   *   *

ఆ తర్వాత, కొన్ని నెలలు గడిచేక—ఒకసారి, నేను ఆఫీసు పనిమీద, ఆ వూరు వెళ్ళడం సంభవించింది. వూళ్ళోకి వెడుతుంటే, జ్ఞాపకం వచ్చింది. గభాల్న ఓహో ఇది, వల్లి వుండే వూరు కదూ?....అడ్రసు ఒకసారి గుర్తు తెచ్చుకున్నాను! వీలు చేసుకుని వెళ్ళేనటు.

ఆ వీధిపేరూ, ఇంటి నెంబరూ నాకు జ్ఞాపకమే!

వీధి అరుగుమీద ఒకావిడ—సుమారు నలభై ఏళ్ళుంటాయి. కుట్టుమిషను—చకచక కుట్టేస్తుంది జాకెట్టో ఏదో, ఒకచిన్న అబ్బాయి కింద కూచుని బుష్కోట్లకి కాజాలు కుడుత్తున్నాడు. నేను నా పేరు చెప్పి, "వల్లి" అని పిలిచేను, ఆవిడ ఆశ్చర్యపోయి, అంతలో నిట్టూర్చింది. "వల్లి వుత్తరాల్లా సేది. మీకేనా? అడిగి "వల్లి చనిపోయిందండీ! దాని ప్రాణం అదే తీసుకుంది. నిద్రమాత్రలు మింగి...." అని కళ్ళు తుడుచుకుంది!

నిర్ఘాంత పోతూంటే, మళ్ళా చెప్పిందామె. "నేను....వల్లి పెద్దక్కని! మీరు ఆఖరిసారిగా రాసేరు, చూసేరా? ఆ వుత్తరం నాకు మేలు చేసింది! ఇదిగో ఈ త్రోవని చూపెట్టినందుకు, చాలా థాంక్సండీ! కూచోండి!" అంటూంటే, "పర్వాలేదు" అని చెప్పి, బయల్దేరాను గబగబా అక్కడ్నించి, ఒక విచారం, మరో తృప్తితో....

*

యద్దనపూడి సులోచనారాణి

సైకో రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్

జాహ్నవి

వెల 12 రూ.

MSC

క్రౌన్ సీరీస్

6-4-81 విడుదల!

విడుదలకు ముందే ఆర్డరిస్తే 11 రూ.లకే!

అతను ఒక అడుగు సోఫా దగ్గరగా వేసాడు. మరుక్షణంలో మోకాళ్ళమీద కూలబడి ఆమె ఒడిలో తల దాచుకున్నాడు. "నేను నిజంగా పిచ్చివాడినేమో నాకు తెలియటంలేదు. నేను రాజానా? రవినా? నేను రవినే. నువ్వు కాదని అంటే నేను నిజంగా పిచ్చివాడినే అనుకుంటాను. నేను పిచ్చివాడినే అయితే నేను వైద్యం చేయించుకుంటాను. జాహ్నవీ! నేనెవరిని? రవినా? రాజానా? చెప్పు. ప్లీజ్ చెప్పు. నువ్వు చెబితే నేను నమ్ముతాను. నామీద నాకు నమ్మకం పోతోంది." అతని కంఠం ఆవేదనతో కంపించింది.

జాహ్నవి అతని తలమీద చెయ్యి వేసింది. అప్రయత్నంగా నిమిరింది. "నాకు కొద్దిరోజులు టైమ్ యివ్వు. నువ్వు రాజావో రవివో చెబుతాను. అంత వరకూ నువ్వు కొంచెం వరకు!" అంది.

అత్యంతం ఉత్కంఠతతో చదివించి, మీరు వూహించని ఎన్నెన్నో మలుపులతో గంగాప్రవాహంలా సాగిపోయే నవలారాజం! శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి సైకో రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్ "జాహ్నవి" కోసం మీ ఆర్డర్ నేడే మీ దగ్గర్లో వున్న బుక్ సెల్లర్ వద్దగాని, న్యూస్ ఏజంట్ వద్దగాని బుక్ చేసుకోండి! 6-4-'81 లోపు బుక్ చేసుకుంటే రూ 11 లకే! పోస్టులో తెప్పించుకోవాలంటే క్రింది చిరునామాకి రూ 10 లు ఎమ్.ఓ. చేయండి. ఒక రూపాయికి వి.పి. పెట్టి, 6-4-'81 అంపేలాగ పంపుతాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతిరోడ్

సికింద్రాబాద్-3